# స్నేహం

రచన:
శ్రీ ఎ. వి. సీతారామమూర్తి.

[ఉత్తరాలద్వారా వ్యక్తి తన్ను తాను వ్యక్తపరచుకొన్నంత సువ్యక్తంగా, సుందరంగా, సులభంగా మరోకృతిద్వారా వ్యక్తపరచుకోవటం అంత సౌలభ్యం కాదు-

హృదయాలలో దాచని అందం సహృదయమైన స్నేహంకోసం చూస్తూనే వుంటుంది - అది లభ్యమైనపుడే ఆ వ్యక్తికి నిజమైన శాంతి, ఆనందమూను - ఇక చదవండి.]

పద్మ దగ్గరనుండి లెటర్ వచ్చింది. ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న సుచరితకి పట్టరాని సంతోషం! ఆనందపుటంచులు వెతుక్కుంటుందా వుత్తరాలలో - అల్లకల్లోలమైన అతని జీవిత సాగరానికి ఒక నీలి నింగి పద్మ - ఎప్పుడూ తనను వేయికళ్లతో పరికిస్తూనే వుంటుంది. మధ్యలో ఆటంకాలూ, అభ్యంతరాలూ తొంగి చూడవు-ఎంతో దూరంగావున్నా ఎక్కడో ఎప్పుడో కలసి వున్నామనే ఆనందం! ఆ ఆనందంలోనే అభిమానం, ఆప్యాయత-అందుకే ఆమె ఉత్తరాలకోసం అంత ఆతృత!

చుట్టూ చేరాణీ లేత నీడలు అలుముకుంటున్నాయి-దూది పింజల్లా కనుపించే మేఘాలు ఆ నీడలలో దాగుంటున్నాయి-నీలి ఆకాశమూ, సముద్రము, దూరపు కొండ, యిసుక రేణువులు, అన్నీ నల్లగామారి ప్రకృతికి తలవంచాయి. అశాంతిగా ఘోషిస్తున్న సముద్రుడి ఆర్తనాదం మరింత ఎక్కువైంది. సుచరితలోని ఆలోచనలు ఆ చీకటి కాంతులలోను, ఆ ధ్వనితరంగాలలోనూ కలిసి పోతున్నాయి - లెక్కలేకుండా - విడని చిక్కుముళ్లు పోగుల్లా - రోడ్డుమీద బారుగా నిల్పిన దీపాలు కాంతులు వెదజల్లుతున్నాయి. ఒక్కుమ్మడిగా-దగ్గరగావున్న సాన్ షాపునుండి మెర్క్యురీ కాంతులు లేతగావచ్చి తాకుతున్నాయి.

శశి హాస్టల్లో లేకపోవడానికి కారణం సుచరితకి అంతుపట్టలేదు. వారంలో రెండు మార్లయినా కలియంతే వుండలేదు తను-బహుశ! సాయంకాలం షాపింగుకి వెళ్ళి వుంటుందని సరిపెట్టుకొంది. దూరంనుండి హాస్టలు ఎంతో బాగుంది. అన్ని గదులనుండీ కాంతులు వింత గొల్పుతూ కన్పిస్తున్నాయి.

శశితో పరిచయం చాల వింతైనది. వచ్చేటప్పుడు భూషయ్యగారు-చెప్పారు తన మేనకోడలు శశిరేఖను తప్పక కలియమని - ఒంటరిగా ఆడది తన జీవితాన్ని గడిపే రోజుల్లో మరొక మనిషితోడు, నీడ అవసరమని అతని వూహ! ఎప్పుడూ ఒక్కసారైనా చూడని శశిరేఖను భూషయ్యగారిచ్చిన ఎడ్రసుతో తెలిసింది. ఎంత అందంగా వుంటుంది శశిరేఖ! సన్నని పొడుగాటిముక్కు-ముఖానికందమిచ్చే వింతపరులు, లేత గులాబిలాంటి నోరు, సన్నగా పొడుగ్గా బాపు బొమ్మలా సాజాగ్గా వుంది. ఆధునిక వేషభాషలకు మచ్చు తునగ్గా వున్నట్లుంది. అలా వున్నప్పటికీ గర్వం లేకుండా ఎంతో ఆప్యాయంగా పలుకరించింది.

'రండి సుచరితగారూ' అనేసరికి ఆశ్చర్యపోయింది తను.

'ఆశ్చర్యపోతున్నారా! అంతా మా మామయ్య వ్రాశారు లెండి' గులాబీ రేకల్లా కదిలాయి ఆమె పెదాలు. చిన్నముఖంలో ఎంతో ఆనందం తొంగి చూసింది. శశిరేఖ ఆ చనువుకు ఆశ్చర్యపోయింది సుచరిత-పట్నాల్లోని చదువుకున్న ఆడపిల్లలు గురించి చాల వినిదితను. వారికెక్కువ గర్వం వుంటుందనీ, అహంభావం పేరుకున్న ఆధునిక బొమ్మలనీ, వాళ్ల స్నేహితులతో తప్ప యితరులతో మాట్లాడరనీ, మాట్లాడినా ఆ మాటల్లో చులకన భావం ఫుట్టిపడుతుందనీ, ఇలా ఎన్నో - కానీ శశిరేఖను చూస్తుంటే అంతా విరుద్ధమనిపించింది-

'క్షమించండి-నేను నిన్ననే వచ్చినా మిమ్మల్ని కల్సుకనే వీలులేకపోయింది. మీ మామయ్యగారు చెప్పారు మిమ్మల్ని వెంటనే కల్సుకోమని' ఆయాసంతో

మంచివారు - పూజించదగినవారు - నేనంటే అమితమైన అభిమానం ఆయనకు_వంటరిగానే నీవూరు వుద్యోగనిమిత్తం వస్తున్నానంటే మీ తోడును జతచేశారాయన - మీతోడులో, స్నేహంలో నా వంటరితనం కొంతైనా దూరమౌతుందని - కొత్తదనానికి కొంచెం భయమనిపించినా తనను తాను పరిచయం చేసుకుంది.

'నిజమేనండీ_ఈ పట్నాలలో కల్పించుకు మాట్లాడేవారు చాల తక్కువ, ఇరుగు పొరుగులతోనే మాట్లాడరు_నిజంగా ఎంతమంది వున్నా వంటరిని ఫీలవవలసి వస్తుంది. అలా లోన్లీగా వుండాలంటే నాకు బలే చిరాకు_అందుకే తెలిసినవాళ్ళువున్నా హాస్టల్లోనే చేరాను. మీరెలా వుండగలుగుతారో మరి! ఇదే పల్లెటూరైతే వచ్చిన మర్నాడే అందరూ పరిచయమైపోతారు.'

శశిరేఖ మాటల్లో నిజం లేకపోలేదు. అప్పుడే తన అభిప్రాయాలని ఎంత చక్కగా వ్యక్తపరుస్తుంది! నిజంగా వంటరితనాన్ని ద్వేషించని స్త్రీ వుంటుందా?

క్రమంగా యిద్దరిలోనూ మైత్రిగాఢంగా అల్లుకుపోయింది. ఒకరి మాటకొకరు విలువ నిస్తారు. ఏ కార్యసాధనకైనా యిద్దరి ఆలోచనలూ ప్రధానం. తను వంటరిగావున్నా శశిని కల్సుకోని వారమంటూ వుండదు. అంత ఆప్యాయత! ఇద్దరి మధ్యా ఏకవచన ప్రయోగమే.

సముద్రం మీదినుండి గాలి చల్లగా, చలిగావీస్తూంది. సుచరిత వెనుకకు తిరిగింది. శశి యింకావచ్చి వుండదు. తనలో తానే గొణుక్కుంది. కొద్దిపాటి దూరంలో ముచ్చటైన ఒక జంట - ముద్దులొలుకుతూన్న ఒకపాప, ఒకబాబు, ఆ చిన్నకాంతిలోనే ఆనందంగా ఆడుకుంటున్నారు. అప్పుడపుడు చేతిలోని టార్చిని సముద్రం పైకివేస్తూ_ఆ కిరణాలు నిశీధంలో దూసుకుపోతూంటే వింతగా చూస్తున్నారు. వాటి గమ్యస్థానం తెలియక - ఒక్కసారి తెల్లటి నురుగ కెరటంపైకి వేస్తున్నారు. ఆ మిరుమిట్లుగొలిపే స్వచ్ఛమైన తెల్లదనానికి ముగ్ధులై చూస్తూ ఆ క్షణంలోనే ఎగిరి గంతువేస్తున్నారు. అలా వారిని చూస్తున్న కొద్దీ ఆనందంగావుంది. పసి హృదయాలలో వెల్లికరిస్తే ఆనందం జీవితంలో మరెప్పుడూ వుండదేమో ననిపించింది. వాళ్ళ సరదాలు చూస్తూ ఆనందంగా మాట్లాడుకుంటున్నారా దంపతులు. 'అదృష్టవంతులు' అనుకుంది సుచరిత తనలోనే_

ఇప్పుడిప్పుడే సగం కాంతులనే ప్రసరింపజేస్తూ మబ్బులమాటునుండి బయటకు వస్తున్నాడు రేరాజు_రేరాణి ఆయన కౌగిట్లో కరగిపోతూంది. లోకానికంతా స్వచ్ఛమైన తెల్లని కాంతిని పులుముతున్నా రిద్దరూ - అందర్నీ ఆనందంలో ముంచి వేయాలన్న కుతూహలంతో_

వంటరిగా వున్నా ఎంతో ప్రశాంతతనీ హాయినీ ప్రసాదిస్తోందా వాతావరణం_ఆ మధ్య ఒకసారి పద్మతో కలసి వచ్చినప్పుడు ఎంతో సేపలాగే మాట్లాడుతూ కూర్చుండిపోయారు. పద్మకీ వాతావరణమెంత యిష్టమో సముద్రమంటే అంత భయం! ఆమె హృదయం ఎంత సుకుమారం? అంతా కవిత్వపు ధోరణి! కళాత్మకమైన ఆలోచనలు_ఆ ఆలోచనలకు రూపులు దిద్దుకోవాలని ఎంతో ఆరాట పడుతుంది. అందులోనే కళను ఆరాధిస్తుంది. పద్మ వెళ్ళిపోయినా ఎప్పుడూ రాస్తుంది తనకు 'మీవూరు వచ్చేయ్యాలని వుంది_నీ గురించీ, అక్కడ ప్రత్యేకమైన ఒక ప్రశాంత వాతావరణం గురించీ' నని_

ఏదో నౌక నిండుగా కదిలిపోతూంది. రేవును విడిచి దూరంగా_కొండమీది లైట్ హౌస్ ఎంతో శ్రాధగా కనుచూపు మేరవరకూ చూస్తూనే సాగనంపుతోంది - నౌకనిండా దీపాలు ఎనలేని కాంతుల నీనుతున్నాయి. సరిగ్గా పద్మ వెళ్ళిపోయినరోజు కూడ తను వంటరిగా కూర్చుంటే ఏదో ఒక నౌక యిలాగే వెళ్ళిపోయింది. ఆ విషయంలో చాల బాధ కలిగింది. పద్మను వీడక తప్పదు! కానీ ఆ ఆప్యాయతా, ఆత్మీయతా, ఆ స్నేహం, అనంతమైనది. అది మనసులకు సంబంధించిన అంతరంగిక బంధం అనక తప్పదు.

అదే నౌకగురించి రాసింది తను పద్మకి రాసిన వుత్తరంలో_దానికి పద్మ తన అభిప్రాయాన్ని ఎంతో చక్కగా వ్యక్తపరచింది. 'మనం తక్కువ కాలంలోనే ఎక్కువ ఆత్మీయత సంపాదించుకో గలిగాము. నిజంగా మనది స్వచ్ఛమైన స్నేహం. అది స్నేహమే అనలేను. ఆ భావానికీ బాంధవ్యానికీ ఏ పదమూ సరిగా సరిపోదేమో! మనం వ్యక్తిగతంగా విడిపోయినా వుత్తరాలద్వారా కల్సుకుంటున్నామనే తృప్తి మిగిలింది. ఒక నావ తనకు

# ఆత్మాభిమానం

రచన :
శ్రీ డి. కృష్ణ.

పశ్చిమ కొండల్లో సూర్యుడు తల ముంచేస్తున్నాడు. అయినా ఆ దేహకాంతుల లోయల్లోనుండి మేఘాలపై ప్రతి బింబిస్తూనే వున్నవి ఎఱ్ఱటి కాంతులు.

పక్షులు కిలకిలా రావాలతో యిరువులకు వేగాన్ని పుంజుకుంటున్నాయి. చేలలో కెళ్ళిన పల్లెపడచులు కలువు మోపులతో బారులు తీరివస్తున్నారు.

ఎఱ్ఱావు ఆత్రంగా వేగాన్ని పుంజుకుని పరిగెత్తడానికి మొదలెట్టింది. అయినా బుల్లిగాడు చేతిలోని పగ్గాన్ని వదల్లేదు. దాని వెనకాల్లే తడబడుతూ పరుగెత్తున్నాడు. ఊరు దగ్గరయ్యేసరికి మరింత ఆత్రంతో ఎఱ్ఱావు గుంజింది.

బుల్లిగాడు ముందరున్న ఊయికి మెటికవిరిసి బొక్క బోర్లాపడ్డాడు. పల్లురాలకున్నా మోచేయి మోకాలు బాగా అరచేతి పడాన గీసుక పోయింది.

బుల్లిగాడు ఏడుపు లంకించుకొని రాళ్ళతో భీరి భీరి వేస్తున్నాడు. రెండుమూడు రాళ్ళు డొక్కలోనే పడ్డాయి. ఆవు తిరిగి చూచి ఆ ఆత్రుతలో మరలా ఆ దెబ్బలు మరచిపోయింది. దూడకోసం కలవరం కామోసు!

ఎఱ్ఱావు యింటి ముంగిటకు పోయి 'అంబా' అంటు అరిసింది. వసారా మూల్లో మెత్తని గుడ్డ పీలికల తాడుతో కట్టేసిన దూడ అరిసింది. అమ్మాంటూ.

పద్మ చేస్తున్నపని అలా వదిలేసి పాల చెంబుతో ప్రత్యక్షమైంది.

ఎఱ్ఱావుని వసారాలోకి పట్టుకొచ్చింది. తవుడూ చింతగింజల పుటక ముందు వెట్టింది. అయినా ఎఱ్ఱావు ఎంతసేపు దూడ వేపే చూస్తూంది మధ్య మధ్య ఓ బొక్కెడుతింటూ. ఆత్రుతుగా గుంజుకుంటున్న దూడను ముద్దు పెట్టుకుంటూ ఆప్యాయంగా మెడతాడు విప్పేసింది.

దూడ జింక పిల్లలా గంతులేస్తూ పరిగెత్తింది అమ్మదగ్గరికి. ఎఱ్ఱావు తృప్తిగా చేపు యిడుస్తూంది. దూడ మరి మరి పొదుగు గుద్దుతూ తాగుతూంది. ఇది మరి పెంకిదిలా వుంది! నొప్పి లేదేమో పాపం! పద్మ అప్రయత్నంగా మనస్సులోనే నవ్వుకుంది. ఆనవ్వులో ఏం అంతరార్థమో మరి?...ఆవు దూడను మమతంతా కూడ దీసుకొని మెత్తగా వళ్ళంతా

---

వీడిపోతూందంటే ఎందుకా విచారం లైట్‌హౌస్‌కి - ఆది సహజమే అనుకో, కానీ క్రమంగా అలవాటు పడాలి! ఎన్నో నావలువస్తుంటాయి! పోతూంటాయి - లెక్కచేయక ధైర్యంగా, నిశ్చలంగా నిల్చోవాలి! కాని నావసంగతి కూడ ఆలోచించాలి. నావే నావ! ఎక్కడికోపోతూంటుంది. ప్రసిద్ధమైన ఒక ఓడరేవుకు అక్కడి కాంతి పుంజానికీ దూరంగా - ఎలావుంటుంది దాని మనసు! ఎన్ని ఒడుదుడుకులున్నా సరే ఆ సాగరంలో అలా పయనించక తప్పదు! ఓడ రేవులో నిశ్చలంగా వుంటూ అక్కడి కాంతి పుంజాన్ని చూస్తూ ఆనందంగా గడపాలని దానికి మట్టుకు వుండదూ? పిచ్చిమొచీ! ఎందుకింతగా ఆలోచిస్తావు?, అసలు నీ ఆలోచనవలే నీకు మనశ్శాంతి నివ్వటంలేదు. వాటిని కొంచెం ఎడంగా వుంచాలి మరి!'

(సశేషం)